# కెవైసి ప్రక్రియ కఠినంగా ఉంటేనే సైబర్ నేరాల నియంత్రణ

**చేవెళ్ల నవంబరు 28, ప్రభాతవార్త :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ బ్యాంక్ అధికారులతో సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి మాట్లాడుతూ బ్యాంకులు, పోలీసుల మధ్య సమాచార మార్పిడి, సైబర్ నేరాల కేసుల్లో త్వరితగతిన ఛేదించడమే ప్రధాన లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందన్నారు. సైబర్ నేరాల వల్ల అమాయక ప్రజలు మోసపోవడం శోచనీయమన్నారు. సాంప్రదాయ మోసాల కంటే సైబర్ మోసాలలోనే ప్రజలు ఎక్కువగా డబ్బు నష్టపోతున్నారన్నారు. బాధితులు తమ డబ్బును తిరిగి పొందేందుకు బ్యాంకులు బలమైన వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సైబర్ మోసం జరిగినప్పుడు బ్యాంకులు సకాలంలో స్పందించి పోలీసులకు సహకరిం చాలన్నారు. ఖాతా ఫ్రీజ్ అయిన తర్వాత ఎలాంటి డెబిట్ లావా దేవీలు జరగకుండా చూడాలని బ్యాంకు అధికారులకు సూచించారు. అనుమానాస్పద లావాదేవీలను వెంటనే ఫ్లాగ్ చేయాలని, మ్యూల్ అకౌంట్లను గుర్తించడంలో బ్యాంకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కేవైసీ ప్రక్రియలు కఠినంగా ఉండాలని చెప్పారు. ఫ్రీజ్ అయిన అకౌంట్ స్టేట్‌మెంట్లు ఎక్సెల్ ఫార్మాట్‌లో పూర్తి వివరాలతో పంపాలని ఆదేశించారు. ప్రతి బ్యాంకులో ప్రత్యేక సైబర్‌క్రైమ్ రెస్పాన్స్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలని సిపి సూచించారు. నోడల్ ఆఫీసర్లు, వారి బ్యాకప్ సిబ్బంది వివరాలు ఎప్పటికప్పుడు

మిగతా 2లో



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# ఈసారైనా ప్రోత్సాహం అందేనా?

గత ఎన్నికలలో ఏకగ్రీవ పంచాయతీలకు నిరాశ

రూ.15 లక్షలు నజరానా ప్రకటించినా అందని నిధులు

ప్రస్తుత ఎన్నికలలో ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా చర్చ

**రంగారెడ్డి అర్బన్, నవంబరు 28 ప్రభాతవార్త :** గత గ్రామ పంచాయతీ ఎన్నికలలో పాలకవర్గాలు ఏక గ్రీవమైతే ప్రోత్సాహక నిధులు వస్తాయని ఆశించిన సర్పంచులకు నిరాశే ఎదురురైంది. ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహక నిధులతో గ్రామాల్లో సమస్యలు పరిష్కరించుకుని అభివృద్ధి చేసుకోవచ్చని భావించిన వారికి ఎదురుచూపులే మిగిలాయి. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలలోనూ మరోసారి ఏకగ్రీవ నినాదం తెరపైకి వస్తోంది. కొన్ని గ్రామ పంచాయతీల్లో వివిధ రాజకీయ పార్టీల నాయకులు సర్పంచ్ స్థానాలకు ఏకగ్రీవం చేసుకోవడానికి అవగాహనకు రావడాని ప్రణాళికలను రూపొందించుకుంటున్నారు. గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైనా ఆయా గ్రామాల సర్పంచులకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క గ్రామ పంచాయతీకి రూ.15 లక్షల నజరాన ప్రకటించింది. గ్రామ అవసరాలకు వినియోగించ్చని ఆశించిన సర్పంచ్‌లకు పదవీకాలం పూర్తి అయ్యే సమయానికి కూడా నిధులు జమ అవ్వలేదు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఆ నిధుల కేటాయింపులో ఇంతవరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ప్రస్తుత ఎన్నికలలో ప్రభుత్వం నుంచి పారితోషకం ఎంత వరకూ వస్తుందో అని గ్రమాలలో చర్చ జరుగుతోంది. గతంలో మాడ్గుల మండలంలో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. అమనగల్ మండలంలో రెండు గ్రామ పంచాయతీలు, యాచారం మండలంలో రెండు గ్రామ పంచాయతీలు, షాద్ నగర్ నియోజకవర్గంలోని కొన్ని గ్రామ పంచాయతీలు, చేవెళ్ల, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాల్లో కూడా ఏకగ్రీవంగా సర్పంచులు ఎంపికైనప్పటికిని ప్రభుత్వం ఆ నాడు ప్రకటించిన రూ.15 లక్షల పారితోషకాన్ని ఇవ్వకపోవడం పట్ల స్థానిక వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాడ్గుల మండలం గుడితండా గ్రామంలో రోడ్లు గుంతలమయంగా మారడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే ఇటీవల ప్రస్తుతం కొనసాగుతున్న ఎమ్మెల్యే నిధులతో పనులు పూర్తి చేయించారు. ఇక అదే గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులు, ఇతర అబివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోయామని మాజీ సర్పంచ్ స్వప్న సురేష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. నాటి ప్రభుత్వం ప్రకటించిన రూ.15లక్షల పారితోషకం ఇచ్చి ఉంటే తమ గ్రామాలు మరిన్నీ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేవాళ్లమని పలుకుతాండ గ్రామ మాజీ సర్పంచ్ ఉసరం నాయక్ తెలిపారు.

# పార్టీలకు అతీతంగా జై

అభివృద్ధి చేసి చూపిస్తానని ఆగమయ్య వాగ్దానం

పెద్దల సమక్షంలో చింతగూడ సర్పంచ్ ఏకగ్రీవంపై తీర్మానం



**షాద్‌నగర్, నవంబర్ 28, ప్రభాతవార్త :** షాద్ నగర్ నియోజక వర్గం పంచాయతీ ఎన్నికల్లో గ్రామస్తులు ఎన్నికల వైపు వెళ్లకుండా ఏకగ్రీవంగా సర్పంచ్ అభ్యర్థిని తీర్మానించి అదేవిధంగా 10 వార్డులను ఏకగ్రీవం చేసేందుకు సుముఖత వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో నామినేషన్ రెండవ రోజు కీలక పరిణామం చోటు చేసుకుంది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం ఫరూఖ్ నగర్ మండలం చింతగూడ సర్పంచ్ ఎన్నిక లేకుండానే ఏకగ్రీవంగా సర్పంచ్‌ను గ్రామ పెద్దలు నిర్ణయించి ఎన్నుకోవటం జరిగింది. గ్రామంలో సుమారుగా 908 మంది జనాభా, 10 వార్డులు ఉన్నాయి. అయితే, ఈ గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తానని, అదే గ్రామానికి చెందిన మాడేమోని ఆగమయ్య ముందుకు వచ్చారు. దీంతో పార్టీలతో సంబంధం లేకుండా పార్టీలకతీతంగా మాడేమోని ఆగమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నటు గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామ పెద్ద మనిషిగా అందరి సమస్యలు తెలిసిన వ్యక్తిగా ఉన్నందున ఆయనను సర్పంచ్ గా ఎన్నుకుంటున్నట్లు గ్రామ పెద్దలు, ప్రజలు పేర్కొన్నారు. సర్పంచ్‌గా ఎన్నిక కాబోతున్న మాడేమోని ఆగమయ్యను పంచాయతీ ప్రజలు అభినందనలు తెలిపారు. ఉప సర్పంచ్ గా వంగూరి శంకరయ్య..గ్రామ సర్పంచ్ మాడెమోని ఆగమయ్యతో పాటు 10 వార్డులు కూడా ఏకగ్రీవంగా గ్రామ పెద్దల సమక్షంలో తీర్మానం చేశారు. ఒకటో వార్డ్ మెంబర్‌గా అనంతమ్మ, రెండో వార్డ్ మెంబర్లుగా స్వర్ణలత, మూడో వార్డ్ మెంబర్గా శ్రీశైలం, నాలుగో వార్డ్ మెంబర్గా పద్మమ్మ, ఐదవ వార్డ్ మెంబర్ గా నరేష్, ఆరవ వార్డు మెంబెర్ గా యాదగిరి, ఏడవ వార్డు మెంబర్గా ప్రభాకర్ రెడ్డి,ఎనిమిదవ వార్డ్ మెంబర్ గా శంకరయ్య, తొమ్మిదవ వార్డ్ మెంబర్ గా మమత, పదో వార్డ్ మెంబర్ గా సత్యంలను గ్రామ పెద్దల అందరి సమక్షంలో ఎన్ను కోవడం జరిగిందని వారు మీడియాకు పేర్కొంటున్నారు.

# అక్కడ కుర్చీ రిచ్ గురూ..



## నందిగామ మండలంలో సర్పంచ్ పదవులకు తీవ్ర పోటీ

**నందిగామ, నవంబరు 28, ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికల సంగ్రామంలో సై అంటున్న ఆశావహులకు కొంతమంది బడా బాబులు ఆఫర్ల ఎర వేస్తూ చుక్కలు చూపిస్తున్నారు. నామినేషన్ల జోరు పెరగటంతో గిరాకీ ఉన్న పంచాయతీలన్నింటిలో ఏకగ్రీవ నినాదం వినిపిస్తోంది. సర్పంచి పదవిపై కన్నేసిన నేతలు పోటీకి దిగుతున్న వారితో బేరసారాలకు దిగుతున్నారు. సర్పంచ్ పదవికి పోటీ నుంచి తప్పుకుంటే లక్ష రూపాయల నుంచి నుండి రూ.కోటి పైచిలుకు ఇస్తాం.. దీంతోపాటు ఉప సర్పంచ్ పదవి ఇస్తాం.. లేదంటే రాబోయే ఎంపిటిసి నీకే ఇచ్చి తాము మద్దతి స్తాం..అంటూ బేరసారాలు.. బుజగింపులకు తెరలేపుతున్నారు. నందిగామ మండలంలో కొన్ని పంచాయతీల్లో ప్రెసిడెంట్ గిరీ దక్కిందంటే పంటపండినట్టే అంటున్నారు. పారిశ్రామికవాడగా పేరెన్నికగన్న మండలంలో నాట్కో ఫార్మ, ఎంఎస్ఎన్ కంపెనీ, శివశక్తి స్పాంజ్ ఐరన్, సింబాబిస్, కన్హా వంటి ప్రముఖ సంస్థలు ఉన్నాయి. కన్హ గ్రామ పంచాయతీలో ప్రపంచంలోనే అతి పెద్ద ధ్యాన మందిరాన్ని నిర్మించారు. కన్హా ఆశ్రమాన్ని హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ గ్లోబల్ హెడ్‌క్వార్టర్‌గా ప్రకటించింది. అతి పెద్ద ధ్యానం కేంద్రంతో పాటు దాని చుట్టూ 8 ఉప కేంద్రాలను తాబేలు ఆకాంలో నిర్మిం చా ం ౦ ి. ధ్యానం చేసే అభ్యాసీలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేందుకు మందిరం చుట్టూ పచ్చదనాన్ని పెంపొందించారు. 1400 ఎకరాల్లో 40 వేల మం దికి పైగా బసచేసేందుకు వసతి సైతం ఏర్పాటు చేశారు. లక్ష మందికి వంటచేసే వంట గదులనూ నిర్మించారు. దేశం నలు మూలల నుంచే కాకుండా విదేశాలను ఆకర్షించే ఆశ్ర మం ఉన్న కన్హా పంచాయతీకి ఆదాయవనరులు పుష్కలంగా ఉంటాయని చెబుతున్నారు. మండలంలో అత్యంత ఖరీదైన పంచాయతీలలో బండోనిగూడ ఒకటి. ఇక్కడ గతంలో ఈ పంచాయతీలో పోటీ లేకుండా ఏకగ్రీవం చేసుకోవటానికి రూ.10 కోట్లు వరకూ నజరానా ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. ఇక చేగూరు, నరసప్పగూడ, మేకగూడ వంటి పంచాయతీలలో అయితే రూ.50 లక్షలు నుంచి రూ.కోటి వరకూ ఆఫర్లు వస్తున్నట్లు సమాచారం. గతంలో నందిగామ మండలం నుంచి సర్పంచ్‌గా ఎన్నికైన వారు ఆ తర్వాత ఎమ్మెల్యే.. ఎమ్మెల్సీ..జడ్పీ ఛైర్మన్ వంటి పదవులు అందుకున్నారంటే ఇక్కడి 'బలం' ఎంతో అర్థమవుతుంది.

గిరాకీ ఉన్న పంచాయతీల్లో కోట్లలో బేరసారాలు

ఏకగ్రీవ పల్లవిలో ఆశావహులు

పోటీకి రాకుండా గతంలో రూ.10 కోట్ల నజరానా!

బిసి జెఎసి రాష్ట్ర కన్వీనర్‌గా సిహెచ్ రమేశ్‌గౌడ్ నియామకం



2

ఎన్నికలు బహిష్కరిస్తాం !

సిఎం ఇలాకాలో గ్రామస్తుల తీర్మానం - తహశీల్దార్‌కు మెమోరాండం

వివరాలు మెయిన్‌లో

**మొయినాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** మొయినాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో జి.పి.వోల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ కార్యాలయాల్లో దరఖాస్తుల పరిష్కారంలో జ్యాపం జరగకుండా ఉండేందుకు ప్రతి గ్రామానికి ఒక గ్రామపాలన అధికారులను నియమించింది. తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిని కులం,

# కదలని ఫైళ్లు

ధ్రువీకరణ పత్రాల జారీలో జిపివోల తీరుపై విమర్శలు

కార్యాలయం చుట్టూ తప్పని ప్రదక్షిణలు

దురుసుగా ప్రవర్తిస్తున్నారని దరఖాస్తుదారుల ఆవేదన

ఆదాయం, సర్టిఫికెట్లు, రెసిడెన్సి సరిఫికెట్ల అర్జీలు వేగంగా పరిశీలించాల్సిన బాధ్యత వీరికి ఉంది. అయితే మండలంలో ప్రభుత్వ ఆదేశాలు అమలు కావడం లేదు. అర్జీ సమర్పించిన వారు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది. అదేమని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ఎక్కువగా మండలంలోని అజీజ్‌నగర్ జిపివో, నర్సింహ పానుగంటి, తోల్కట్ట బండి గణేష్, బాకారం ఉరడి రాజు, పెద్దమంగళారం బానుచెందర్ తదితర జిపివోలపై ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నత అధికారులు జోక్యం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రమాదంలో పార్కు స్థలాలు

శ్రీనివాస్ నగర్ కాలనీ పాత లే అవుట్‌లో పార్కు కోసం 266 గజాలు కేటాయింపు

రాత్రి వేళల్లో యథేచ్ఛగా ఆక్రమణ చర్యలు

చదును చేసి కంచె ఏర్పాటుకు ఏర్పాట్లు

ప్రేక్షకపాత్రలో మునిపల్ అధికారులు

**మేడ్చల్, నవంబర్ 28. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీలో గతంలో ఏర్పాటు చేసిన పాత లేఅవుట్లలో పార్కులు, దేవాలయ భూములు, కమ్యూనిటీ స్థలాలు వరుసగా కబ్జాలకు గురవుతున్నా వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. రియల్ ఎస్టేట్ రంగంలో రేట్లు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో, దశాబ్దాలుగా ఖాళీగా ఉన్న సామూహిక భూములపై గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమణలు ప్రారంభించారని స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దీనికి తోడు, మున్సిపల్ అధికారులు సమస్యను పట్టించుకోకపోవడంతో పరిస్థితి మరింత దిగజారుతోందని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మేడ్చల్-గిర్మాపూర్ రోడ్డులో ఉన్న శ్రీనివాస్ నగర్ కాలనీ పార్కు స్థలం చర్చనీయాంశంగా మారింది. 1985లో రూపొందించిన ఈ లేఅవుట్‌లో అప్పట్లో పార్క్ కోసం లే అవుట్‌లోని కేటాయించిన 266 గజాల 25వ నంబర్ ప్లాట్ ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. లేఅవుట్ మ్యాప్‌లో స్పష్టంగా పార్కుగా చూపించిన ఈ ప్రదేశాన్ని ఇటీవల కొందరు వ్యక్తులు రాత్రివేళల్లో చదును చేసి, గుంతలు తవ్వి, కడ్డీలు వేసి కంచె ఏర్పాటుకు సిద్ధమవుతున్నట్లు స్థానికులు గమనించారు. ఈ ప్రాంతంలో ప్లాట్ రేట్లు గజానికి రూ. 25 వేలకు పైగా ఉండటంతో, పార్కును కూడా ప్లాట్‌లా అమ్ముకునే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**పార్కు స్థలం కబ్జా చేయడానికి కొత్త పత్రాలు**



ఆక్రమణకు సిద్ధంచేసిన సిమెంట్ స్తంభాలు





పార్కు కోసం కేటాయించిన ఈ స్థలాన్ని ఎవరికి విక్రయించారో, ఎలాంటి పత్రాలు సృష్టించారో స్పష్టంగా తెలియడం లేదని, ఇక్కడ అనుమానాస్పద వ్యక్తుల సంచారం ఎక్కువైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు స్థలాన్ని శుభ్రపరచి, మార్కింగ్ వేస్తూ కనిపించటం వల్ల కాలనీవాసులు అప్రమత్తమయ్యారు. ఇలా చూస్తూ ఉంటే పార్కు స్థలం రాత్రికి రాత్రే ఎవరి చేతిలోకైనా వెళ్లిపోతుందని, ఇప్పటికే డీల్ జరిగిందా కొత్త పత్రాలు సృష్టించారా లేక అధికారులు ఏదైనా అడ్జస్ట్ చేస్తున్నారా అని నివాసితులు ప్రశ్నిస్తున్నారు. పాత లేఅవుట్లలోని భూమి రికార్డులు మున్సిపల్ కార్యాలయంలో అప్‌డేట్ కాకపోవడం, ఫీల్డ్ సర్వేలు జరగకపోవడం, టౌన్ ప్లానింగ్ అధికారులు స్థలాలను రిశీలించకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. పార్కు స్థలం అంటే కాలనీ ప్రజలందరికీ చెందిన హక్కు అని, అది ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదు అని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.



కాలనీ లే అవుట్

**చర్యలు తీసుకోవాలి**

పార్కులు, దేవాలయ స్థలాలు, రోడ్ల విస్తరణ కోసం కేటాయించిన భూములు ఇలా వరుసగా కబ్జాలకు గురయ్యే ప్రమాదం పెరిగిందని మేడ్చల్ ప్రజలు ఆగ్రహవ వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మేడ్చల్ మున్సిపల్ అధికారులు స్పందించి పాత లేఅవుట్ మ్యాప్‌లు, రికార్డులు, రిజిస్ట్రేషన్ పత్రాలు, కొత్తగా సృష్టించిన డాక్యుమెంట్లు అన్నింటినీ పరిశీలించి, వివాదాస్పద భూమిపై స్పష్టత తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో మేడ్చల్ పట్టణ అభివృద్ధి దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.



4

## జ్యోతిరావు పూలేకి నివాళి



4

## సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలి

## ఎన్నికల వేళ అక్రమార్కులపై నిఘా 2

షాద్‌నగర్ రాయికల్ టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ కేంద్రం

# హోటల్ బాయ్ ఆత్మహత్య

**శామీర్‌పేట, నవంబరు 28, ప్రభాతవార్త :** మజీద్‌పూర్‌లోని బావార్చి హోటల్‌లో కూలీగ పనిచేస్తున్న ఓ యువకుడు విశ్రాంతి తీసుకునే ఆ హోటల్ పై అంతస్థులో గల గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం రాత్రి శామీర్‌పేట మండలం మజీద్‌పూర్‌లోని భవార్చి హోటల్‌లో, అలియాబాద్ చౌరస్తా వద్ద గల హోటల్స్ కూలీగ పనిచేస్తున్న కూలీ అం జాన్ (21) అనే యువకుడు భవార్చి హోటల్ పైన గల గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం మజీద్ పూర్‌లోని బావార్చి హోటల్‌లో, అలియాబాద్ చౌరస్తా వద్దగల వారి హోటల్‌లో రోజు కూలీగ అంజాన్ పనిచేస్తారన్నాడు. అయితే శుక్రవారం సాయంత్రం అలియాబాద్ చౌరస్తా వద్ద గల హోటల్‌లో పనిచేసి మజీద్ పూర్‌లోని బావార్చి హోటల్‌పై అంతస్థులోగల గదిలో విశ్రాంతి తీసుకుంటారని, తిరిగి మళ్లీ హోటల్‌కు రాకపోవటంతో ఎందుకు రాలేదని పైన గల గదికి వెళ్లి చూడగ గదిలోపలి నుంచి బిడియం పెట్టుకుని లోపల ఉరివేసుకుని మృతిచెంది ఉన్నట్లు సిబ్బంది గుర్తించినట్లు తెలిసింది. అయితే గదిలోపలి నుంచి బిడియం పెట్టుకుని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం అందటంతో వెంటనే శామీర్‌పేట పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. అయితే ఆత్మహత్య చేసుకున్న కూలీ యువకుడు బెంగాల్‌కు చెందినవాడు అని, ఆత్మహత్యకు గల కారణాలు, ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రౌడీ షీటర్లను బైండోవర్ చేయండి

ఎస్పీ స్నేహమెహ్రా

**వికారాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠినమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా హెచ్చరించారు. శుక్రవారం జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ జిల్లా లోని పోలీస్ అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా జిల్లాలో మూడు దశల్లో జరగ ఎన్న ఎన్నికల ప్రక్రి య, భద్రతా ఏర్పాట్లు మరియు బందోబస్తుపై అధికా రులకు ఆమె స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. జిల్లా వ్యాప్తం గా 582 గ్రామాలలోని 608 పోలింగ్ లొకేషన్‌లలో ఉన్న 4956 పోలింగ్ స్టేషన్‌లలో ఎన్నికలు జరుగుతాయని, ఈ ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం పూర్తి సన్నద్ధంతో ఉండాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, నిబంధనల ు కఠినంగా అమలు చేయాలని, ఉల్లంఘనలకు పాల్పడే వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ





మాట్లాడుతున్న జిల్లా ఎస్పి స్నేహా మెహ్రా

మిగతా 2లో

# గుప్త నిధుల కోసం అర్ధరాత్రి తవ్వకాలు



గుంతలు తవ్విన దృశ్యం

8 మంది అరెస్టు

నిందితుల నుండి ఈర్టిగా కారు, 2 ద్వీచక్రవాహనాలు 8 సెల్‌ఫోన్‌లు స్వాధీనం

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 28, ప్రభాత వార్త:** పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ వెంచర్‌లో అర్ధరాత్రి వేళ గుప్త నిధుల కొరకు పూజలు చేసి మట్టి తవ్వుతుండగా పోలీసులు 8 మంది వ్యక్తులను పట్టుకుని కేసు నమోదు చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పట్టుబడిన వారి నుండి కారుతో పాటు రెండు ద్వీచక్ర వాహనాలు, 8 మెబైల్ ఫోన్‌లు, పూజా సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. సంఘటన వివరాలు స్థానిక సీఐ రాజు వర్మ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపల్లి గ్రామ శివారు ఇన్ఫోసిస్ కంపెనీ సమిపంలోని మారుతినగర్ వెంచర్ సర్వేనెంబరు 255లో అర్ధ రాత్రి దాటిన తర్వాత కొందరు వ్యక్తులు గుంతలు తవ్వి మట్టితీస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు సంఘటన స్థలికి చేరుకోగా 8 మంది వ్యక్తులు అందులో ఇద్దరు పూజారులు గడిపల్లి మహేశ్ (33), అమ్మనమంచి హర్ష ( 24)లతో పాటు గోలుసుల అజయ్ (19), మిరియాల ప్రశాంత్ (19), బాషగోని శివ ( 21), ఉర్సు శివ (19), బోక్కా విష్ణువర్ధన్ రెడ్డి ( 20 ), బీగూడెం అరవింద్ ( 30 )లు పట్టుబడ్డారు.

మిగతా 2లో

# 12 ఏళ్ల క్రితం నిర్మించుకున్న గుడిని కూల్చేస్తారా?

ప్రతాప సింగారంలో స్థానికుల ఆందోళన

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 28, ప్రభాతవార్త:** ప్రభుత్వ స్థలంలో నిర్మించిన గుడిని రెవెన్యూ అధికారులు కూల్చివేయడంతో ప్రతాప సింగారం గ్రామంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గుడిని కూల్చివేసినందుకు నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రతాప సింగారంలోని ప్రభుత్వ స్థలంలో గౌడ కులస్తులు దాదాపు 12 సంవత్సరాల క్రితం శ్రీ కంఠ మహేశ్వరస్వామి గుడిని నిర్మించి పూజలు చేస్తున్నారు. ప్రభుత్వ భూమిలో గుడి నిర్మించారని కొందరు వ్యక్తులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఘట్‌కేసర్ మండల రెవెన్యూ



ధర్నా చేస్తున్న గ్రామస్తులు, బిజెపి కార్యకర్తలు

మిగతా 2లో

# భార్య హత్యకేసులో నిందితునికి జీవిత ఖైదు

**పెద్దేముల్, నవంబరు 28, ప్రభాతవార్త:** భార్య హత్యకేసులో ఓ నిందితునికి జీవిత ఖైదు శిక్ష ఖరారు అయింది. పెద్దేముల్ ఎస్ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలం బండపల్లి గ్రామానికి చెందిన నిందితుడు గుండపల్లి అలియాస్ దంతపురం రవి 2016లో తన భార్యను హత్యచేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితున్ని కోర్టులో హాజరు పరిచారు. వాదోపవాదాలు విన్న వికారాబాద్ సేషన్ జడ్జి ఎస్.శ్రీనివాస్‌రెడ్డి నిందితుడు రవిని దోషిగా తేలుస్తు జీవిత ఖైదుతో పాటు రూ.5 వేలు జరిమాన విధించారు. జరిమాన చెల్లించకపోతే ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధించినట్లు ఎస్ఐ తెలిపారు.



# నేడు బిఆర్ఎస్ 'దీక్షాదివస్'

కెసిఆర్ ఆమరణ దీక్ష ప్రారంభించి ఈనెల 29కి 15 ఏళ్లు అవుతున్న సందర్భంగా పలుచోట్ల దీక్షా దివస్ పేరిట ఆ నాటి త్యాగాల ఘట్టాలను గుర్తు చేసుకోవటానికి బిఆర్ఎస్ శ్రేణులు జిల్లాల్లో ఏర్పాట్లు చేశాయి.

# ఎన్నికలు సజావుగా జరిగేలా శ్రద్ధ వహించాలి

..జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**పెద్దేముల్, నవంబరు 28, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం పెద్దేముల్ మండలం మన్‌సాన్‌పల్లి క్లస్టర్‌లోని మన్‌సాన్‌పల్లి, కొండాపూర్, చైతన్యనగర్, దుగ్గాపూర్, మదనంతాపూర్, మంబాపూర్ క్లస్టర్‌లోని మంబాపూర్, జనగాం, మారేపల్లి, మారేపల్లితాండా, కందనెల్లి క్లస్టర్‌లోని కందనెల్లి, కందనెల్లితాండా, రుక్మాపూర్, రేగొండి గ్రామ పంచాయతీలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగానిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. అవసరానికి అనుగుణంగా సిబ్బందిని పెంచుకోవాలని సూచించారు. నామినేషన్ల దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవపత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిలో ఎవైన తప్పులు ఉంటే సరిచేసుకునే విధంగా అభ్యర్థులకు సహకరించాలని అన్నారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులఖర్చుల వివరాలు ఎప్పటికప్పుడు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలో పోటీ చేసే అభ్యర్థుల వ్యయాలకు సంబంధించి బ్యాంకు ఖాతాలు ఉండాలనియాయన సూచించారు. సర్పంచ్, వార్డు మెంబర్ల నిబంధనలకు అనుగుణంగానే ఖర్చులు పెట్టాలనే విషయము అభ్యర్థులకు స్పష్టంగా తెలియజేయాలని ఆయనఅధికారులను సూచించారు. నామినేషన్ల కేంద్రాల పరిశీలనలో యంపీడీఓ రతన్‌సింగ్, రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.



నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్

# దివ్యాంగులకు పూర్తి స్థాయి సేవలు అందించేందుకు చర్యలు

-దివ్యాంగుల దినోత్సవ సంబరాల్లో అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

ఘట్‌కేసర్, నవంబర్ 28, ప్రభాతవార్త: దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లోని దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సంబరాలలో భాగంగా ఆమె సెంటర్‌లోని దివ్యాంగులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీ రాధికాగుప్తా మాట్లాడుతూ సెంటర్‌లో ఉన్న 110 మంది దివ్యాంగులకు అవసరమైన ఫిజియో థెరప్పీ సౌకర్యాలను తప్పకుండా కల్పిస్తామని తెలిపారు. దివ్యాంగులకు రావాల్సిన ఫించన్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరగా మంజూరయ్యేలా చూస్తామని చెప్పారు. ఆటో సౌకర్యం కల్పించాలని, సెంటర్‌కు అసౌకర్యవంతంగా ఉన్న రోడ్డును బాగు చేయించాలని దివ్యాంగుల తల్లిదండ్రులు తెలుపగా తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. వాటర్ ఫిల్టర్, పిల్లల క్రీడాపరికరాలు, సెంటర్ మరమ్మత్తులు చేయాలని కోరగా చేయిస్తామని తెలిపారు. పుట్టినరోజు జరుపుకున్న దివ్యాంగులతో కేక్ కట్ చేయించి వారికి ఏసీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఓ సాంబశివరావు, డిపిఎం ఆనంద్, ఎపిఎం మునిస్వామి, వికలాంగుల సమాఖ్య అధ్యక్షులు రవి, సీసీ శివశంకర్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లలిత తదితరులు పాల్గొన్నారు.



ఎదులాబాద్‌లోని దివ్యాంగుల పునరావాస కేంద్రంలో మాట్లాడుతున్న మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా

# రాయికల్ టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ కేంద్రం

తనిఖీ కేంద్రాన్ని సందర్శించిన షాద్‌నగర్ ఆర్డీవో సరిత

**షాద్‌నగర్, నవంబరు 28, ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికలలో బాగంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై రాయికల్ టోల్ ప్లాజా వద్ద ప్రభుత్వం వాహనాల తనిఖీ కేంద్రాన్ని (ఎస్.ఎస్.టి) ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం వాహనాలు అతనికి కేంద్రాన్ని స్థానిక ఆర్డిఓ సరిత పరిశీలించారు. ఆమె వెంట స్థానిక తహసిల్దార్ నాగయ్య ఉన్నారు. అదే విదంగా రాయికల్ గ్రామంలో నామినేషన్ కేంద్రాన్ని పరిశీలన చేయడం జరిగింది.



నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో

## మా జ్ఞాపకాల్లో మీరు శాశ్వతం

**షాద్‌నగర్, నవంబరు 28, ప్రభాతవార్త:** గతం ఆనవాళ్లు పోతాయేమో గానీ, మీరు ఇచ్చిన ప్రేమ, అభిమానం, సేవ మాత్రం ఉండిపోతుంది." అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి కొనియాడారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో కేఎన్‌ఆర్ గార్డెన్ లో మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కీర్తిశేషులు తాండ్ర వీరేందర్ రెడ్డి మొదటి వర్ధంతి వేడుకలకు జితేందర్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతోపాటు కాంగ్రెస్ నేత మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి తదితరులు హాజరై వీరేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. న్యాయ రంగంలో ఎంతోమంది పేదలకు సేవలు అందించారని షాద్ నగర్ చరిత్రలో ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని ఏపీ జితేందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్యాముసుందర్ రెడ్డిలు కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి నర్సింగరావు సైతం నివాళులు అర్పించారు. మీడియా నివాళికీర్తిశేషులు తాండ్ర వీరేందర్ రెడ్డి మొదటి వర్ధంతి వేడుకల సందర్భంగా స్థానిక మీడియా ప్రతినిధులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర జిల్లా డివిజన్ నాయకులు పలువురు హాజరయ్యారు. తాండ్ర వీరేందర్ రెడ్డి చిత్రపటానికి పుష్పాలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు జర్నలిస్టు కేపీ, లక్కాకుల రమేష్ కుమార్, రాఘవేందర్ గౌడ్, నరసింహారెడ్డి, రఘు తదితరులు కార్యక్రమానికి హాజరై వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా నాన్నకు ప్రేమతో ఎంతో గొప్పగా వారితో స్నేహం ఉన్న వారిని ప్రతిభ వర్ధంతికి పిలిచి ఆయన ఆత్మ శాంతి చేకూరేల చేసిన తాండ్ర శ్రవణ్ రెడ్డి ఆయన సతీమణి మాది జెడ్పిటిసి విశాల వారు అభినందించారు.



తాండ్ర వీరేందర్ రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు నాయకులు

40 ఏళ్ల క్రిందట కోళ్లీఫారమ్ స్థలాలు

# దళితులకు కేటాయించారు

..36 మంది ఫారమ్ జాగల్లో కబ్జాల్లో ఉన్నాం
..మాకే కేటాయించాలి
..పెద్దమంగళారం సర్వే 218లో కబ్జాల్లో ఉన్న దళితులు డిమాండ్

**మొయినాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:**40 ఏళ్ల క్రిందట అప్పటి ప్రభుత్వం ఆర్థికంగా దళితుల ఎదుగుదల కోసం మొయినాబాద్ మండలంలోని పెద్దమంగళారంలో 36 మంది దళితులకు సర్వే నెం 218లో 6 ఎకరాల 30 గుంటల భూమిని కేటాయించి, కోళ్లీఫారమ్‌లను ఏర్పాటుచేసి, ఒక్కొక్కరికి 250 గజాల చోప్పున పట్టాలు ప్రతుకుదెరువుకోసం ఇచ్చారని, అప్పటి నుండి ఇప్పటి వరకు కబ్జాలో ఉన్నామని, అట్టి భూమిని తిరిగి దళితులకు వారి సంక్షేమానికే కేటాయించాలని, దాదాపు 45 ఏళ్ల నుండి కబ్జాలో ఉండి అట్టి భూమిని ఏవరు కబ్జాలకు పాల్పడకుండా రక్షించుకున్నామని, ఇప్పుడు కనీసం కూటికి లేని, నిరుపేదలు, రెక్కాడితేగాని డొక్కనిండని దళితులము, మా ఫారమ్ స్థలాలు మాకే కేటాయించాలని, దళితులు డిమాండ్ చేస్తున్నారు, పెద్దమంగళారంలో ప్రభుత్వం చేప్పట్టి ఆర్టికల్చర్ ఏర్పాటుకు సర్వే నెం 218లో భూమిని కేటాయించింది, అందులో కబ్జాలో ఉండి సాగుచేసుకుంటున్న, రైతులకు 300 గజాల చోప్పున, లావన్‌పట్టా ఉన్నవారికి 700 గజాలు స్థలం ఇస్తామని హామి ఇచ్చారు, అదే సర్వే నెంబర్‌లో 6: 30 గుంటల ఎకరాలను 1982లో దళితులకు కొళ్లఫార్మ్‌లు ఏర్పాటుచేసి దళితులకు జీవనోపాధి కల్పించారని, శుక్రవారం దళితులు కబ్జాలో ఉన్న కోల్లఫారమ్ స్థలం పై జెసిబితో సదును చేసి, చూట్టు కంచవేసారు, కబ్బాలో ఉన్న దళిత కుటుంబాలు అడ్డుకున్నారు, ఈ సందర్భంగా వారు, అధికారులను, ప్రభుత్వ పెద్దలను వేడుకుంటున్నారు, మాకు గతంలో కేటాయించిన కోళ్లీఫారమ్ స్థలాలను మాకు కేటాయించి, నిరుపేదల మైన మాకు సహాయం చేయాలని కోరుతున్నారు, కనీసం ఇండ్ల స్థలాలకు లేక అద్దెకు ఉంటున్న దుస్థితిలో ఉన్నామని, అట్టి స్థలాలను తిరిగి ఇండ్ల స్థలాలుగా మాకే కేటాయించాలని వారు డిమాండ్ చేస్తున్నారు, ఈ కార్యాక్రమంలో పెద్ద మంగళారం దళిత కుటుంబాలు పాల్గోన్నారు,

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**మేడ్చల్, నవంబరు 28, ప్రభాత వార్త:** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ గ్రామంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ భక్తి శ్రద్ధల నడుమ అత్యంత ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన రాజు ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన మహాపడ పూజలో పూజారులు శాస్త్రోక్తంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించగా, అనంతరం జరిగిన మహాపడి ఊరేగింపు గ్రామం మొత్తం సందడి చేసింది. డప్పులు, బజాలు, అలంకారాలతో సాగే ఊరే గింపును చూడటానికి భక్తులు తరలి వచ్చారు. పూజ కార్యక్రమం ముగిసిన అనం తరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధ్యాత్మికత, భక్తి, ఆనందం ప్రజలందరి హృదయాల్లో నిలిచిపోయేలా సాగింది. ఈ మహాపడిపూజ కార్యక్రమంలో మాజీ ఎంపి సీతారాం నాయక్, జిల్లా బిజెపి నాయకులు కృష్ణ, మల్లికార్జున్ ముదిరాజ్, మహేందర్, వెంకటేష్, రాజు, నాగేందర్ గౌడ్ పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి పూజలో స్వాములు

# శంకర్‌పల్లిలో కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి పాదయాత్ర

పడిపూజ నిర్వహించిన సిరిపురం శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి...



**శంకర్‌పల్లి, నవంబరు 28, ప్రభాత వార్త:** శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని తెలంగాణ శబరిమలగా పేరుగాంచిన అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం కన్నుల పండుగగా అయ్యప్ప స్వామి పాదయాత్ర పడిపూజ జరిగింది. శబరిమలకు పాదయాత్రగా వెళ్లినటువంటి సిరిపురం శ్రీకాంత్ రెడ్డి, ఈ పడి పూజను అయ్యప్ప స్వామి మందిరంలో నిర్వహించారు. ఈ పడి పూజకు అయ్యప్ప స్వాములు, మహిళలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. 41 రోజులు శబరిమలకు పాదయాత్రగా విజయవంతంగా వెళ్లి తిరిగి వచ్చిన స్వాములను ఆలయ ప్రాంగణంలో ఆలయ నిర్వాహకులు ఘనంగా స్వామివారి శేష స్వామివారి చిత్రపటాలను బహుకరించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దండు మోహన్, జాదవ్ వెంకటేష్ యాదవ్, గుండ శేఖర్, జంగయ్య, లింగం, రాఘవేందర్, సాయికిరణ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భరత్ రెడ్డి, శ్రీకర్, మురళి, విక్రాంత్ ఉన్నారు.

# దివ్యాంగులు స్ఫూర్తి ప్రదాతలు

-జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి

**వికారాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** దివ్యాంగులు స్ఫూర్తి ప్రదాతలు అని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఆటల పోటీలు జిల్లా కేంద్రంలోని స్థానిక బ్లాక్ గ్రౌండ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యతిథిగా విచ్చేసి జెండా ఊపి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూదివ్యాంగుల ు జూనియర్, సీనియర్స్ రెండు విభాగాలుగా విభజించి క్రీడల్లో భాగంగా అంధులకు రన్నింగ్, షాట్ పుట్, చెస్, బదిరులకు రన్నింగ్, షాట్పుట్, జావెలిన్ త్రో, శారీరక దివ్యాంగు లకు షాట్పుట్, క్యారం, జావెలిన్ త్రో, బుద్ధి మాంద్యం వారికి రన్నింగ్, షాట్పుట్ వంటి క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు. సమాజంలో దివ్యాంగులు సాధారణ పౌరులతో సమానంగా అన్ని రంగాల్లో బాగా రాణిస్తు స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారని ఆమె అన్నారు. అన్ని అవయవాలు సక్రమంగా పనిచేసే వ్యక్తులు విజయాల ు సాధిస్తే, ప్రతికూలతల ు అదిగమిస్తూ అసమాన విజయాల ు సాదించే దివ్యాంగులు ఎంతో మందికి స్ఫూర్తి ప్రదాతలుగా నిలుస్తారని అన్నారు. దివ్యాంగుల తల్లి తండ్రులు, టీచర్లు, గార్డియ న్ల పిల్లలకు తోడుగా నిలిచి వారికి సకాలంలో సరైన ప్రోత్సహన్ని అందిస్తు దివ్యాంగుల ు ముందుకు నడిపించాలని సూచించారు. ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా తమ కాళ్లపై తామే నిలబడాలని మనోస్థైరం పెరగడమే కాక వారిలో ఉన్న ఆత్మస్థైర్యం పెంపొందడానికి దోహదపడతాయని తెలిపారు. ఇఈ ఆటల పోటీలు నిర్వహించడం వల్ల వాళ్లలో ఉన్న ఆ భద్రత భావం పోతుందని. ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ తరపున దివ్యాంగుల కు అవసరమైన సదుపాయాల ు కల్పిస్తూ వారిని అన్ని విధాలా ప్రోత్సహిస్తూ దివ్యాంగులలో ఆత్మగౌరవాన్ని మరింత పెంచి సమాజంలో దివ్యాంగుల పట్ల చూపిస్తున్న వివక్షత ను పారదోలెందుకు ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లా స్థాయి ఆటల పోటీలలో పాల్గొన్న వారందరు రాష్ట్ర స్థాయిలో కూడా అద్భుతమైన ప్రతిభ చూపి విజయాల ు సాదించాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ కాంతారావు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జెండా ఊపి క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి

# బ్రిలియంట్ స్కూల్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**షాద్ నగర్, నవంబరు 28, ప్రభాతవార్త:** సమాజంలో సంప్రదాయ వంటకాలే ఆరోగ్య దాయకమని షాద్ నగర్ పట్టణంలోని బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపల్ థామస్ రెడ్డి, డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, ఆరోగ్య రెడ్డిలు అన్నారు. భిన్నరుచుల సమ్మేళనంతో ఫుడ్ ఫెస్టివల్ 2025 నిర్వహించారు. విద్యార్థినులే స్వయంగా రకరకాల వంటలతోపాటు చిరుతిళ్లను తయారు చేసి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫెస్టివల్‌లో తెలంగాణ వంటకాలైన పులిహోరా, రాగిజావ, రవ్వలడ్డూ, సున్నుండలు, జొన్నరొట్టెలు, పప్పు వంటి సంప్రదాయ వంటకాలతో పాటు మీట్ అండ్ వెజ్ బిర్యానీ, ఫైనాఫిల్ కేక్, చాక్లెట్‌కేక్, పానీపూరీ, చాట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బిస్కెట్లు, చాయ్, ముస్లిం ప్రత్యేక వంటకమైన కీర్, రబడ స్వీట్ ఇంకా ప్రత్యేక తెలంగాణ వంటకాలు ఎన్నో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపల్ థామస్ రెడ్డి, డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, ఆరోగ్య రెడ్డిలు మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో విచ్చలవిడిగా కళ్లకు ఆకట్టుకునే, నోటికి రుచిని అందించే విధంగా ఉండే రంగురంగుల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి హానిచేస్తాయంటూ ఏ రకమైన ఆహార పదార్థాలను తింటే శరీరంలోని ఏ అవయవానికి ఉపయోగపడుతుందో విద్యార్థినులు వివరించారు. సంప్రదాయ వంటకాలే ఆరోగ్యదాయకం అన్నారు. విద్యార్థినులు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను ఆహారపదార్థాల ప్రాధాన్యత గురించి తెలియ జేయడానికి ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ దోహదపడతాయన్నారు. అంతేకాదు విద్యార్థులు మార్కెట్లోని మెలకువలను ధరలను మరియు వారి భావా వేషాలను వ్యాపార లావాదేవీలను లసుగులను వారి యొక్క నైపుణ్యతను కనులారా చూడటం కన్నుల పండుగ మారింది. తోటి విద్యార్థులు ఉత్సాహంతో అదేవిధంగా ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో తల్లిదండ్రుల సహకారంతోనే ఈ వేడుక ఆద్యంతం ఆసక్తి కల్పించింది. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



సాంప్రదాయ వంటకాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు




విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

# అభివృద్ధిని మరిచిన స్థానిక ఎమ్మెల్యే

-కాగితాలకే పరిమితమైన అభివృద్ధి పనులు
-స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి గుణ పాఠం చెప్పాలి
-బీఆర్ఎస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

**వికారాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ అయినటువంటి గడ్డం ప్రసాద్‌కుమార్ హైదరాబాద్‌లో మకాం వేసి నియోజకవర్గ అభివృద్ధిని మరిచిపోయారని బీఆర్ఎస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, గతంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మీతో..నేను కార్యక్రమంతో ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండేవారని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నగరానికి పరిమితమయ్యారని, సొంతపార్టీ నేతలు సైతం కలిసేందుకు వెళ్ళితే దర్శనమిచ్చే పరిస్థితిలో లేరని విమర్శించారు. నియోజకవర్గాన్ని ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధి చేస్తామని గొప్పలు చెబుతూ, కాగితాల్లోనే నియోజకవర్గ అభివృద్ధి పనులు కనిపిస్తాయి తప్పా..ఆచరణలో అభివృద్ధి పనులు కనిపించవని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి బుద్ధి చెప్పేలా నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ మద్దతుదారులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శివకుమార్, నాయకులు శ్రీనివాస్, అనిల్, మోహన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిసిల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టద్దు

42 బిసి రిజర్వేషన్స్ సాధన సమితి నాయకురాలు టిజి.ఉషారాణి

**షాద్‌నగర్, నవంబరు 28, ప్రభాతవార్త:** 3000కోట్ల రూపాయల కోసం రెండు కోట్ల బీసీల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టడం సహించరాని అన్యాయం చేస్తుంది. అగ్ర కులాలకు కొమ్ము కాస్తు బీజేపీ బి ఆర్ యస్ తో కుమ్మక్కు అయి కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు చేస్తున్న అన్యాయంలో భాగమే 42 బీసీ రిజర్వేషన్స్ ఇంప్లిమెంట్ చేయకుండా ఎన్నికలు నిర్వహణచేస్తుంది .ఈ మధ్య ప్రకటించిన 42 బీసీలకు రిజర్వేషన్ల విషయంలోరెండు కోట్ల మంది బీసీల జీవితాలతో ఆడుకుంటున్నారు. బీసీలను అగ్నికి ఆహుతి చేస్తున్నారు. మొత్తం మీద బీసీల ఆత్మగౌరం పై చావు దెబ్బ తీశారు. బీసీల రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్పించడానికి ఎలాంటి ప్రయత్నాలు చెయ్యలేదు. బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ టీఆర్ఎస్ పార్టీలు ఎండగట్టండి.



టిజి ఉషారాణి

## బిసి జెఎసి రాష్ట్ర కన్వీనర్‌గా సిహెచ్ రమేశ్‌గౌడ్ నియామకం

**శామీర్‌పేట, నవంబరు 28, ప్రభాతవార్త:** బిసి జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా డాక్టర్ సిహెచ్ రమేశ్‌గౌడ్ (శామీర్‌పేట) నియమితులయ్యారు. ఆయనను బిసి జెఎసి రాష్ట్ర కన్వీనర్‌గా నియమిస్తూ బిసి జెఎసి చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం నుంచి నగరంలోని రాష్ట్ర బిసి జెఎసి కార్యాలయంకు వెళ్లి రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ నుంచి రాష్ట్ర కన్వీనర్‌గా నియామక పత్రాన్ని అందుకున్నారు. బిసి జాతి జాగృతి కోసం కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు రాష్ట్ర బిసి జెఎసి చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా బిసి జెఎసి రాష్ట్ర కన్వీనర్‌గా నియ మితులైన సిహెచ్ రమేశ్‌గౌడ్ మాట్లా డుతూ నగరంలోని రాష్ట్ర కార్యాల యంలో బిసి జెఎసి సమావేశం జరిగి నట్లు దీనిలో ఎంఆర్‌పిఎస్ వ్యవ స్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, బిసి జెఎసి రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్, బిసి జెఎసి వర్కింగ్ చైర్మర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో బిసి జెఎసి రాష్ట్ర కన్వీనర్‌గా తనను నియమించి నట్లు తెలిపారు. తన కు ఈ పదవిని ఇచ్చి బాధ్యత పెంచినందు కు ఆయన వారికి దన్యవాదాలు తెలి పారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటంలో ముందు ఉంటానని, బిసిలకు న్యాయం జరిగే వరకు పోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు. బిసిలకు ఉద్యోగం, రాజకీయంగా ఎన్నికల్లోనూ అన్నింటిలోనూ రిజర్వేషన్లు దక్కేలా పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. బిసిలు అందరు ఏకతాటిపై ఉండి పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనిలో బిసి విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్‌గౌడ్,కుల్కచర్ల శ్రీనివాస్, దీటి మల్లయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



రమేశ్‌గౌడ్‌ను బిసి జెఎసి రాష్ట్ర కన్వీనర్‌గా నియమిస్తూ పత్రాన్ని అందజేసిన తెలంగాణ రాష్ట్ర బిసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్,పాల్గొన్న పలువురు బిసి నాయకుల దృశ్యం




మేడ్చల్ జిల్లాలోని పల్లవి ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో జరిగిన ఎన్‌సిసి రైజింగ్‌డేలో పాల్గొన్న లెఫ్.కర్నల్ సరత్ తుపారాణి, తదితరుల దృశ్యం

# విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ నాయకత్వ విలువలు అవసరం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 28, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ విలువలు అవసరమని లెఫ్.కర్నల్ సరత్ తుపారాని అన్నారు. మేడ్చల్ జిల్లా కీసర మండలంలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎన్‌సిసి రైజింగ్‌డేను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లెఫ్.కర్నల్ సరత్ తుపారాని ఎన్‌సిసి కేడెట్లను ఉద్దేశించి మాట్లాడుతూ సేవా భావం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం వంటి లక్షణాలు వారి భవిషత్‌ను తీర్చిదిద్దుతాయని అన్నారు. డైరక్టర్ సుశీల్‌కుమార్ పేర్కొంటూ ఎన్‌సిసి కెడెట్లు క్రమశిక్షణకు మారుపేరుగా రాణిస్తారని, విలువలు మరింత బలపడేలా ఉండాలని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ శ్రీలత చన్నప్రగడ అథితులను స్వాగతించి ఎన్‌సిసి కెడెట్ల కృషిని, సంవత్సరంలో చేపట్టిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కెడెట్ల గార్డ్ ఆఫ్ ఆనర్, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్‌సిసి శిక్షణ ప్రదర్శనలు అందరి ప్రశంసలను అందుకున్నాయి.

## రైతుల హక్కును పరిరక్షించేందుకే చట్టం

వ్యవసాయాధికారిణి ఉషా

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబరు28, ప్రభాతవార్త:** రైతుల ప్రయోజనాలే కీలకమని, వారి హక్కులను పరి రక్షించేందుకే విత్తన చట్టాన్ని ప్రభుత్వం తీసుకువ చ్చిందని జిల్లా వ్యవసాయా ధికారిణి ఉషా అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు ముసాయిదాపై అందరి భాగ స్వామ్యంతో అభిప్రాయ సేకరణ నిమిత్తం ఐడీఓసీ సమావేశ మందిరంలో 200 మంది సమక్షంలో ముసాయిదా విత్తన బిల్లు 2025 పై అవగాహన సదస్సు నిర్వహించారు. అంతకు ముందు డాట్ సెంటర్ శాస్త్రవేత్త మధు శేఖర్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా నూతన ముసాయిదా విత్తన బిల్లు 2025పై వివరించారు.

అనంతరం ప్రతి ఒక్కరి దగ్గర నుండి అభిప్రాయ సేకరణ తీసు కోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముఖ్యంగా ప్రస్తుత వ్యవసాయ సాగు పరిస్థితుల కనుగుణంగా కేంద్ర ప్రభుత్వం నూతన విత్తన చట్టం తీసుకు వచ్చిందన్నారు.

ఈ కార్య క్రమంలో జిల్లా ఉద్యా నవన శాఖ అధికారి సురేష్, కెవికె శాస్త్రవేత్త డా.కృష్ణ, ఇతర జిల్లాల అధికారులు, రైతులు విత్తన డీలర్లు, విత్తన కంపె నీలు, ఎన్జీవోలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE
PRL. SENIOR CIVIL JUDGE,
MEDCHAL MALKAJIGIRI DISTRICT
AT :: MALKAJIGIRI / KUSAIGUDA
O.S. No.871 of 2025

Between
**1) Katipally Mamatha** W/o. Late Katipally Srikanth Reddy, Aged about 36 years, Occ: House Wife, H.No.3-9-92, Sharadha Nagar Opp: D.C.C Bank, Ramanthapur, Hyderabad, Telangana - 500013. M.No.9030410899
**2) Master Katipally Rushanth Reddy** S/o. Late Katipally Srikanth Reddy, Aged about 9 years, Occu: Student, H.No. 3-9-92, Sharadha Nagar Opp: D.C.C Bank, Ramanthapur, Hyderabad, Telangana - 500013.
(Rep. through his natural mother & guardian i.e., plaintiff No.1)
**3) Kumari Katipally Gowri Tanmayi** D/o. Late Katipally Srikanth Reddy, Aged about 13 years, Occu: Student H.No. 3-9-92, Sharadha Nagar Opp: D.C.C Bank, Ramanthapur, Hyderabad, Telangana - 500013.
(Rep. through her natural mother & guardian i.e., plaintiff No.1) ...Plaintiffs
AND
**1) The Tahsildhar,** Uppal Mandal, Medchal Malkajigiri dist., Telangana-500039.
**2) The Tahsildhar,** Bibinagar, Bibinagar Mandal, Yadhadri Bhongiri District, Telangana State - 5018126.
**3) All Concerned** ...Defendants
To
**All CONCERNED**

**PUBLIC NOTICE**

The above named plaintiff has filed OS No.871 of 2025 on the file of HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJIGIRI DIST, AT MALKAJIGIRI/ KUSAIGUDA to declare the plaintiff as sole Legal Heir & successor to the estate of Late Katipally Srikanth Reddy, S/o. K. Anji Reddy, who died on 18-08-2025. The Hon'ble Court has directed to take out public notice through publication to all concerned, inviting objections/claims if any, on the subject matter and the matter is posted on **30/12/2025.**
Therefore please take notice accordingly and if any person is aggrieved or has any objection/claim on the subject matter, may appear before the Hon'ble Court either in person or through a counsel at **10.30 am., on 30/12/2025,** failing which the matter will be decided in accordance with law.

**SCHEDULE OF PROPERTY**

All that House bearing No.3-9-91, Northern Part (PTI No: 1020304290) on Plot No.19, admeasuring 200 Sq.Yds., or 167.2 Sq.Mtrs in Survey No.37/1, situated at Sharadhanagar, Ramanthapur Village, under GHMC, Uppal Circle, Uppal Mandal, Medchal Malkajgiri District, Telangana, and bounded by:- NORTH: House of Buchaiah on H.No.3-9-90, SOUTH: House No.3-9-91 Southern Part on Plot No.19 Southern Part, EAST: 20' ft Wide Road, WEST: Plot No.10 & Part of Plot No.11 of Neighbours.

*(BY ORDER OF THE HON'BLE COURT)*

**Sd/- K. NARSI REDDY
N.V. RATHNAM**
**Advocates**
Off: H.No.16-113/2, Alwal, Medchal Malkajigiri Dist-15, **Mob: 9666854794.**

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్ఐ

**కుల్కచర్ల,నవంబరు 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ పంచాయితీలో పోలింగ్ కేంద్రాన్ని ఎస్ఐ రమేష్ కూమార్ సిబ్బందితో కలిసి శుక్రవారం పరిశీ లించారు. రాబోయే సర్పంచ్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, సౌకర్యం, తాగు నీరు, మరుగు దొడ్ల సదుపాయాలను పరిశీలించారు. ఎన్నికల సమయంలో శాంతి భద్ర తకు విఘాతం కలిగించరాదని అన్నారు. ఈ పరిశీలనల్లో పంచాయతీ కార్యదర్శి మరి యు పోలీసు సిబ్బంది ఉన్నారు.


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ రమేష్

## ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం
### ఎంపిడిఓ రామకృష్ణ నాయక్

**కుల్కచర్ల,నవంబరు 28 ప్రభాతవార్త:** ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని ఎంపిడిఓ రామకృష్ణ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్


ఎన్నికల శిక్షణలో పాల్గొన్న అయా శాఖల అధికారులు

కార్యాలయంలో ఆయా శాఖల అధికారులకు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు నిర్వహణలో అవలంబించాల్సి న విధివిధానాలు, పోస్టల్ బ్యాలెట్ వినియోగం తదితర అంశా లపై శిక్షణ ఇచ్చారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తాహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎఈఓ అబిబ్హ్మద్, ఎఎఒ చంద్రశేఖర్,ఎఈ మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అధికారి

**జిల్లేడు చౌదరిగూడెం, నవంబరు 28, ప్రభాతవార్త:** జిల్లెడు చౌదరిగూడ మండలంలో ప్రత్యేక అధికారి వెంకయ్య నాయక్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వనం పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ నిర్వహిస్తున్న రికార్డులు నామినేషన్ స్వీకరించే పద్ధతిని సంబంధిత రిటర్నింగ్ అధికారిని తెలుసుకున్నారు. నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీఓ హన్మంత్ రెడ్డి, రిటర్నింగ్ అధికారి ఈ పార్వతి,పంచాయతీ కార్యదర్శులు రాములు సౌజన్య సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.


నామినేషన్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా అధికారి వెంకయ్యనాయక్

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు
### చేవెళ్ల ఎసిపి కిషన్

**షాబాద్, నవంబరు 28, ప్రభాతవార్త :** ప్రశాంత వాతావరణంలో గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చేవెళ్ల ఎసిపి కిషన్ తెలిపారు. షాబాద్ మండల పరిధిలోని సమస్యాత్మక, క్లిష్టమైన గ్రామాల్లో శుక్రవారం షాబాద్ సీఐ కాంతారెడ్డి, ఎస్సై రమేష్, పోలీస్ బెటాలియన్ తో మాక్ డ్రిల్ నిర్వహించారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున ప్రజలు ఎన్నికల నిబంధనలు పాటించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.


రుద్రారంలో పోలీస్ బెటాలియన్ తో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న పోలీసులు

## భద్రతా ఏర్పాట్లపై ఎసిపి శ్రీకాంత్ గౌడ్ సమీక్ష

**కొత్తూరు, నవంబరు28,ప్రభాతవార్త :** కొత్తూరు మండలంలోని 12 గ్రామ పంచాయతీల కోసం ఎన్నికల అధికారులు మొత్తం నాలుగు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ఇన్స్పెక్టర్ నర్సయ్యతో కలిసి మల్లాపూర్, గూడూర్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, కేంద్రాల్లో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఏసీపీ సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా బాధ్యతగా సహకరించాలని సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్సై సత్యశీలా రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గోపాల్, కానిస్టేబుల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.


నామినేషన్ కేంద్రాల్లో భద్రాతను తనిఖీ చేస్తున్న ఎసిపి శ్రీకాంత్ గౌడ్

## నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలి
### ..డిప్యూటీ కలెక్టర్ చంద్రకిరన్

**పెద్దేముల్, నవంబరు 28, ప్రభాతవార్త:** నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలని డిప్యూటి కలెక్టర్ చంద్రకిరన్ అధికారులకుసూచించారు. శుక్రవారం పెద్దేముల్ మండలంలోని పెద్దేముల్ క్లస్టర్, గాజీపూర్ క్లస్టర్లను ఆయన సందర్శించి నామీనేషన్ల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటి కలెక్టర్ చంద్రకిరన్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని అధికారులు ప్రత్యేక శ్రద్ద వహించాలని అన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అన్నారు. ఆయన వెంట యంపిడిఓ రతన్సింగ్ తదితరులు ఉన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటి కలెక్టర్

## తపస్ మండలాల నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**కొడంగల్,నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణా ప్రాంత ఉపాధ్యాయ సంఘం


తపస్ ఉపాధ్యాయ సంఘం నూతన ఎన్నికైన కార్యవర్గం

తపస్(టీపీయుఎస్)కొడంగల్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్రశాఖ ఆదేశాల ప్రకారం రాబోయే మూడు సంవత్సరాల కాలానికి నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం స్థానిక సీపీఎస్ బాలుర పాఠశాల కొడంగల్లో తపస్ జిల్లా గౌరవ అధ్యక్షులు సుంకరి వెంకటయ్య అధ్యక్షతన పట్టణంలో నిర్వహించారు. ఈ ఎన్నికల పరిశీలకులుగా హనుమప్ప, ఎన్నికల అధికారిగా తపస్ పెద్దేముల్ మండల అధ్యక్షులు పట్లోళ్ళ అనిల్ వ్యవహరించారు. ఇందులో దుద్యాల ,బొంరాస్పేట ,దౌల్తాబాద్, కొడంగల్ మండలాల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ప్రాథమిక సభ్యులు, మండల బాధ్యులు, కార్యవర్గ సభ్యులు, జిల్లా బాధ్యులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సుంకరరి వెంకటయ్య మాట్లాడుతూ సంఘం నిర్మాణం, ఉపాధ్యాయుల సంక్షేమం, అభివృద్ధి, సమస్యల పట్ల అధికారులతో ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ప్రాథమిక సభ్యులకు తపస్ సభ్యులకు ఎల్లప్పుడు సేవలందించడానికి సిద్దంగా ఉంటుందన్నారు. తపస్ జాతీయ భావాలు కలిగి దేశభక్తి, క్రమశిక్షణ, అంకిత భావంతో పనిచేసే నిబద్ధత కలిగిన ఏకైక సంఘంగా అభివర్ణించారు. ఉపాధ్యాయులకు రావాల్సి న పీఆర్సీ, డీఏలు, పెండింగ్లో ఉన్న జీపీఎఫ్ బకాయిలు, టీఎస్జీఎల్ఐ ఉపాధ్యాయుల టెట్ సమస్యపైన లోతుగా చర్చించి తీర్మాణం చేసి జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కడియాల సంగమేష్, హకీం బాలరాజు, బాకారం మొగులప్ప, రాయల శ్రీనివాస్, ఆశప్ప, కే. నారాయణ, శ్రీనివాస్రెడ్డి, ఇల్లూరి క్రాంతికుమార్, బాకారం లక్ష్మీ నారాయణ, సిరుసని రమేష్, రాఘవేంద్ర, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ తపస్ మండల అధ్యక్షులుగా పృధ్వీసింగ్, ప్రధాన కార్యదర్శిగా డి.నాగప్ప ,బొంరాస్పేట్ అధ్యక్షులుగా బాకారం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఏ. మహేష్, దౌల్తాబాద్ మండల పతస్ అధ్యక్షులుగా డి. నాగేష్, ప్రధాన కార్యదర్శిగా బసప్ప, దుద్యాల మండల తపస్ అధ్యక్షులుగా శంకరప్ప, ప్రధాన కార్యదర్శిగా టీ. తేజస్వినిలను ఎన్నుకున్నారు.

# రేపటి నుంచి నామినేషన్లు ప్రారంభం

-మండల వ్యాప్తంగా 10 నామినేషన్ల క్లస్టర్లు ఏర్పాటు

**ధారూరు, నవంబరు 28 ప్రభాతవార్త:** ధారూర్ మండలంలోని 6,261 ఓటర్లు ఉన్నారు. అందులో 17,797 పురుషులు ఉండగా 18,464 మహిళలు ఉన్నారు. 34 గ్రామపంచాయతీలకు గా ను 286 వార్డులు ఉన్నాయి. నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటుచేసిన క్లస్టర్ ధారూర్ మండలంలోని 10 క్లస్టర్లు ఏర్పాటు చేశారు. ధారూర్ -1 క్లస్టర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురులో ధారూర్, లక్ష్మినగర్ తండా, ధారూర్ స్టేషన్, రాంపూర్ తండా, ధారూర్ -2 రైతు వేదిక క్లస్టర్ లో గట్టేపల్లి, హరిదాసు పల్లి, అల్లీపూర్, చింత కుంట, కేరెల్లి గ్రామ పంచాయతీ లో కెరెల్లి, ఎబ్బ నూరు, కొండాపూర్ కుర్ద్, ము న్నూరు సోమరం, కుక్కింద గ్రామపంచాయతీ కార్యాలయంలో కుక్కిందా, ధర్మాపూర్, కొండాపూర్ కలాం, హౌస్ పల్లి, గడ్డమీద గంగారం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో గడ్డమీది గంగారం, నర్సా పూర్, రుద్రారం, నాగసమందర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నాగసముందర్, అల్లాపూర్, గురుదోట్ల రైతు వేదికలో గురుదోట్ల, అంపల్లి, పులిచింత మదుగు తండా, నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాగారం, కుమ్మరి పల్లి, దోర్నాల, మోమిన్ కలాన్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మోమిన్కలాన్ ,అంతారం, మోమిన్కుర్ద్, రాజాపూర్, తరిగోపుల గ్రామపంచాయతీ కార్యాలయంలో తరిగోపుల నాగసాన్ పల్లి, మైలారం గ్రామాలకు సంబంధించిన నామినేషన్ల ను స్వీకరిస్తారు.


మైలారం గ్రామ పంచాయతీ

ఈనెల 30 ుంచి వచ్చేనెల 2 తేదీ వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు దాఖలు చేయవచ్చని అధికారులు తెలుపుతున్నారు. నామినేషన్ల క్లస్టర్లలో అన్ని ఏర్పాట్లు చేశామని ఎంపీడీవో నరసింహులు తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ు ముందుగానే పంచాయతీ కార్యదర్శిలకు సమావేశం ఏర్పాటు చేసి వివరించడం జరిగిందని చెప్పారు.

## నాడు అమరణ నిరాహారదీక్ష చేసిన దినం
# నేడు 'దీక్షాదివస్'

.. జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షాదివస్ కార్యక్రమం ఏర్పాటు
..బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలి
.. మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నాడు బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ అమరణ నిరహారదీక్ష చేపట్టిన దినంగా నవంబరు 29వ తేదిని దీక్షాదివస్గా బిఆర్ఎస్ పార్టీ ఘనంగా జిల్లాలో నిర్వహించుకోవటానికి ఏర్పాట్లు చేసింది. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం దీక్షాదివస్ కార్యక్రమంను నిర్వహిస్తున్నారు. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో దీక్షాదివస్ కార్యక్రమాన్ని జిల్లా పార్టీ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించనున్నారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలువురు పార్టీ సీనియర్ నాయకులు అందరు పాల్గొననున్నారు. ఈ దీక్షాదివస్ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని, జిల్లా వ్యాప్తంగ బిఆర్ఎస్ శ్రేణులు అంత తరలిరావాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం మేడ్చల్ జిల్లా పరిధిలోని దుండిగల్-గండిమైసమ్మలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఉదయం 9.30గంటలకు దీక్షాదివస్ కార్యక్రమం ప్రారంభం అవుతుందని అందరు సకాలంలో పాల్గొనాలని బిఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ తెలంగాణ సాధన కోసం అమరణ నిరహారదీక్ష చేసిన రోజు నవంబరు 29వ తేదీ అని దీన్ని బిఆర్ఎస్ పార్టీ దీక్షదివస్ కార్యక్రమంగా తీసుకుని దీన్ని బిఆర్ఎస్ పార్టీ ఘనంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం జిల్లా పార్టీ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేశారని దీనిలో జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ పదవులు ఉన్న రాష్ట్ర, జిల్లా, పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల, మండల, మున్సిపాల్టీల, గ్రామాల నుంచి బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని సూచించారు. జిల్లాలో దీక్షాదివస్ కార్యక్రమంలో పాల్గొనటానికి జిల్లా వ్యాప్తంగా శనివారం గులాబి శ్రేణులు అంతా తరలివెళ్లనున్నారు.


మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా బిఆర్ఎస్ దీక్షదివస్ కార్యక్రమ పోస్టర్ను ఆవిష్కరించిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డితో పాటు పాల్గొన్న పలువురు నాయకుల దృశ్యం

## 12 ఏళ్ల క్రితం నిర్మించుకున్న గుడిని కూల్చేస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు జేసీబీతో వచ్చి ఇటీవల గుడిని కూల్చివేశారు. దీంతో గ్రామస్తులు ఆందోళన చేపట్టగా స్థానిక బిజెపి నాయకులు మద్దతు ప్రకటించి రోడ్డుపై బైఠాయించడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ప్రభుత్వ భూమి సర్వేనెంబరు 378లో దాదాపు ఐదు గుంటల భూమి కేటాయించాలని ఆందోళన కారులు డిమాండ్ చేశారు. తమకు న్యాయం జరిగేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు మాజీ ఎంపీపీ వై. సుదర్శన్రెడ్డి, గౌడ సంఘం నాయ కులు జె స్వామి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, సత్తయ్య గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పోలీసులు సంఘటన స్థలం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవే క్షించారు.

## గుప్త నిధుల కోసం అర్ధరాత్రి తవ్వకాలు

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు విచారించగా గుప్తా నిధుల కొరకు గుంతలు తవ్వుతున్నట్లు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి ఈర్టిగా కారు ( టీఎస్ 08 జెపి 0398 ) ఒక మోటార్సైకిలు, స్కూటీ ద్విచక్ర వాహనంతో పాటు 8 సెల్ఫోన్లు, పూజ సామాగ్రి అయిన రెండు గౌరలు, 12 గవ్వలు, కొబ్బరికాయ, నిమ్మకాయలతో పాటు తదితర పూజ సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజు వర్మ తెలిపారు.

## కెవైసి ప్రక్రియ కఠినంగా ఉంటేనే సైబర్ నేరాల నియంత్రణ

(మొదటి పేజీ తరువాయి)

అప్డేట్ చేసి ఉంచాలని ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఫ్రీజ్/డీఫ్రీజ్ అభ్యర్థనలు, స్టేట్మెంట్లు, కేవైసీ వివరాలు 3 రోజుల లోపు పరిష్కరించాలని ఆదేశించారు. బ్యాంకు సిబ్బంది కి సైబర్ క్రైమ్ పోలీసులతో సమన్వయంగా ఉండేలా బ్యాంకింగ్ శాఖ ఉన్నతాధికారులు శిక్షణ ఇవ్వాలని సూచించారు. బ్యాంకులు, పోలీసుల సమన్వయంగా పనిచేస్తే సైబర్ దర్యాప్తులు వేగవంతమవుతాయని స్పష్టం చేశారు. ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు తమ బ్యాంకు ఖాతాలను సరిచూ సుకోవా లన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే సంబంధిత బ్యాంకు అధికారులను, పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, మాదాపూర్ డీసీపీ రితిరాజ్, రాజేంద్రనగర్ డీసీపీ యోగేష్ గౌతమ్, సైబర్ క్రైమ్స్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, క్రైమ్స్ డీసీపీ ఎ. ముత్యం రెడ్డి, మాదాపూర్ ఎస్ఓటి డీసీపీ శోభన్ కుమార్, ఏడీసీపీలు, ఏసీపీలు, వివిధ బ్యాంకు అధికారులు, ఇన్ స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## కొడంగల్లో సర్పంచ్ పదవికి 18 నామినేషన్లు

**కొడంగల్,నవంబర్ 28 ప్రభాతవార్త :** సర్పంచ్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శుక్రవారం రెండవరోజు కొడంగల్ మండలంలోని 25 గ్రామ సర్పంచ్ స్థానాలకు గాను 18 మంది అభ్యర్దులు నామినేషన్లు దాఖలు చేశారు. ప్యాలమద్దీ వార్డు స్థానానికి 3, చిన్ననందిగామ సర్పంచ్ స్థానానికి 1, వార్డు స్థానాలకు 8మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఉడిమే శ్వరంలో వార్డు స్థానాలకు గాను 6గురు అభ్యర్దులు నామి నేషన్లు దాఖలు చేశారు. అలాగే నాగారంలో 3గురు అభ్యర్దులు సర్పంచ్ స్థానానికి నామినేషన్లు దాఖలు చేయగా చిట్లపల్లిలో వార్డు స్థానానికి ఒకరు నామినేషన్ దాఖలు చేశారు. పర్సపూర్లో 3గురు సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేయగా 8 మంది వార్డు స్థానానికి నామినేషన్లు దాఖలు చేశారు. హుస్సేన్పూర్లో 3గురు అభ్యర్దులు సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేయగా హస్నాబాద్లో సర్పంచ్ స్థానానికి ఒకరు, వార్డు స్థానాలకు 14గురు నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే పెద్దనందిగామలో సర్పంచ్ స్థానానికి ఒకరు, వార్డు స్థానాలకు 5గురు నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే పాటిమీదిపల్లిలో సర్పంచ్ స్థానానికి ఇద్దరు నామినేషన్లు దాఖలు చేయగా లక్ష్మపల్లి, టేకుల్కోడ్ గ్రామాల్లో సర్పంచ్ స్థానాలకు ఒక్కొక్కరు చొప్పున నామినేషన్లు దాఖలు చేయగా అంగడిరైచూర్, లక్ష్మీపల్లిలో వార్డు సానాలకు ఒక్కొక్కరు చొప్పున, టేకుల్కోడ్లో వార్డు స్థానాలకు ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. అలాగే రావులపల్లి, ఇందనూర్లో సర్పంచ్ స్థానానికి ఒక్కొక్కరు చొప్పున నామినేషన్లు దాఖలు చేయగా రావులపల్లిలో వార్డు స్థానానికి ఒకరు నామినేషన్ దాఖలు చేశారు. మొత్తంగా మండలంలో సర్పంచ్ స్థానాలకు 18 నామినేషన్లు దాఖలు కాగా వార్డు సభ్యుల స్థానాలకు గాను 51 మంది అభ్యర్దులు నామినేషన్లను దాఖలు చేశారు.

## ఐక్యత కోసం యూనిటీ మార్చ్

**అత్తాపూర్, నవంబరు 28, ప్రభాతవార్త:** దేశ ఐక్యత కోసం యూనిటీ మార్చ్ను నిర్వహించడం జరుగుతుందని పలువురు బిజెపి నేతలు పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం యూనిటీ ఫర్ మార్చ్ కార్యక్రమాన్ని నారగూడెం మల్లారెడ్డి కన్వీనర్ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నేషనల్ తెలంగాణ యూత్ డైరెక్టర్ ప్రసాద్ , బిజెపి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ , రంగారెడ్డి జిల్లా యూత్ ఆఫ ీసర్ ఐసయ్య, ముఖ్య అతిధులుగా పాల్గొని జండా ఊపి యూని టీ ఆఫ్ మార్చ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు .అత్తాపూర్ లోని హైదర్గూడా వై జంక్షన్ దగ్గర నుండి ప్రారంభమై 143 పిల్లర్ నెంబర్, ఈశ్వర్,




థియేటర్, గోల్డెన్ ప్యాలెస్ హోటల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నుండి పిల్లర్ నెంబర్ 144 సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అభివృద్ధి పథంలో నడపడానికి ముందుకు రావాలని కోరారు. దేశానికి దశా దిశా చూపించే ఐపిఎస్ అధికారులు మన ప్రాంతం శివరాంపల్లిలోనే ట్రైనింగ్ పొందుతున్నారని ఈ ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్ కి దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య కాలేజ్ అత్తాపూర్ బ్రాంచ్ యువతీ బ్రాంచ్ యువకులు, ఉషోదయ స్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు హైదర్గూడా అత్తాపూర్ రాజేంద్రనగర్ యువకులు, మరియు టి. అంజన్ కుమార్ వైస్.శ్రీధర్ ఎం. కొమురయ్య పి. మల్లేష్ యాదవ్, కాదం సుధాకర్, సాబాద విజయకుమార్, గొరిగె రాజు, పాల్గొన్నారు.

## గంగన్నగూడెం సర్పంచ్ అభ్యర్థిగా చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి

**కొందుర్గు, నవంబరు 28 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గంగన్నగూడెం గ్రామ సర్పంచ్ పదవికి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం నాడు ఆయన గ్రామస్తులతో కలిసి నామినేషన్ల స్వీకరణ కేంద్రానికి వెళ్లి తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సిద్దులూరి చంద్రశేఖర్ రెడ్డి, తుంపల్లి గోపాల్ రెడ్డి, చిట్టెం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగారెడ్డి గూడా గ్రామ సర్పంచ్ బరిలో జర్నలిస్ట్ విష్ణు

లింగారెడ్డిగూడా గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు
రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాలని పిలుపు

**షాద్నగర్, నవంబరు 28, ప్రభాతవార్త :** షాద్ నగర్ నియోజకవర్గంలోనే ఒక ప్రత్యేకత స్థానాన్ని పొందిన ఫరుక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓ యువ జర్నలిస్టు రాజకీయాల్లో ఎంటరయ్యారు. గ్రామ యువత సహకారంతో సర్పంచ్గా పోటీ చేసేందుకు బరిలో దిగారు. షాద్ నగర్ లో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుగా కొనసాగుతున్న బచ్చల విష్ణు నేడు దూసకల్ క్లస్టర్ లో లింగారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఈ ప్రాంతం నుండి ఒక జర్నలిస్టుగా ఉన్న వ్యక్తి పోటీ చేస్తుండడం విశేషం. గ్రామంలో యువత మిగతా వర్గాలు ఎంతో మద్దతు ఇస్తున్నాయని పార్టీలకు అతీతంగా తాను నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. లింగారెడ్డి గూడ గ్రామంలో ఇద్దరు బడా నాయకులు ఉన్నారు. ఒకరు మాజీ ఎమ్మెల్యే టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు, మరొకరు మాజీ ఎమ్మెల్యే భీష్మ కిష్టయ్యలు ఉన్నారు. ఈ గ్రామం ఇద్దరు మాజీ ఎమ్మెల్యే లను నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన సందర్భాలు ఉన్నాయి. ఇక్కడ ఏం జరిగినా రాజకీయంగా మంచి ఆసక్తి కలుగుతుంది. మొట్ట మొదటిసారి యువకుడు అందులో జర్నలిస్టుగా ఉండి పోటీకి ఆసక్తి చూపడం ఇప్పుడు గ్రామంలో చర్చించుకుంటున్నారు. తనకు మద్దతు ఇచ్చి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేస్తానని విష్ణు పేర్కొంటున్నారు. రాజకీయాల్లో యువతకు అవకాశం కల్పించాల్సి న బాధ్యత నాయకులు పై ఉందని తనకు మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ ఎన్నికల ఉత్సాహం

## రెండో రోజునే భారీగా నామినేషన్లు

**కొత్తూరు, నవంబరు 28, ప్రభాతవార్త :** కొత్తూరు మండల పరిధిలో పంచాయతీ ఎన్నికల ఉత్సాహం శుక్రవారం మరింతగా పెరిగింది. రెండో రోజు నిర్వహించిన నామినేషన్ ప్రక్రియలో మొత్తం 16 మంది సర్పంచ్ అభ్యర్థులు, 76 మంది వార్డ్ సభ్యుల నామినేషన్లు దాఖలు చేశారు. వివిధ గ్రామ పంచాయతీల వారీగా నామినేషన్లు ఈ విధంగా వచ్చినట్లు అధికారులు తెలిపారు. మల్లాపూర్ తండా - 1, తీగాపూర్- 4, కొడిచెర్ల - 1, కొడిచెర్ల తండా - 2, ఎస్బీ పల్లి - 3, పెంజర్ల - 9, ఇనుల్నర్వ - 2 ఇక రేపుతో నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో, పెద్ద ఎత్తున అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం ఉన్నట్లు ఎన్నికల అధికారులు అంచనా వేస్తున్నారు.


అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరిస్తున్న అధికారులు


దుద్యాల సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న అలివేలు

## దుద్యాల్ మండలంలో 38 నామినేషన్లు..

**దుద్యాల్, నవంబరు 28, ప్రభాతవార్త :** సర్పంచు ఎన్నికల్లో బాగంగా రెండవ రోజు శుక్రవారం మండల వ్యాప్తంగా 15 మంది సర్పంచు అభ్యర్థులు, 23 మంది వార్డు మెంబర్ అభ్యర్థులుగా నామినేష న్లు వేశారు. సర్పంచు అభ్యర్థులుగా నాజ్ ఖాన్ పల్లి 4గురు, అల్లిఖాన్ పల్లి, హకీంపేట్ ముగ్గురు, దుద్యాల్, కుదురుమల్ల, ఈర్లపల్లి, సంట్రకుంట తండా, చి ఖ్మల్ మైలారం ఒకరు చొప్పున సర్పంచు అభ్యర్థులుగా నామినేష న్లు దాఖలు చేశారు. మండల వ్యాప్తంగా 23 మంది వార్డు సభ్యులుగా నామినేషన్ల ు వేశారని దుద్యాల ఇంచార్జ్ ఎంపీడీవో జైపాల్ రెడ్డి, ఎంపీవో సత్యనారాయణ తెలిపారు.

## కేశంపేట మండలంలో 35 నామినేషన్లు..

**కేశంపేట , నవంబరు 28, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలో రెండవ రోజు కొనసాగుతున్న సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల పర్వం. శుక్రవారం కేశంపేట మండల పరిధిలోని 29 గ్రామ పంచాయతీలలో మొదటి రోజు 24 మంది రెండవ రోజు శుక్రవారం సర్పంచ్ అభ్యర్థులుగా 35 మంది, రెండు రోజులు కలుపుకొని మొత్తం 59 మంది సర్పంచి అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. వార్డు సభ్యులుగా రెండు రోజులు కలిపి 106 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.


తొమ్మిది రేకుల క్లస్టర్లో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ పత్రాలను అందజేస్తున్న కాకునూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి పంది లింగం.

## పటిష్టమైన చర్యలు చేపట్టండి
### శంషాబాద్ డిసిపి

**కొందుర్గు, నవంబరు 28, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా పూర్తి బందోబస్తు నిర్వహించాలని శంషాబాద్ డిసిపి రాజేష్ పోలీసులను ఆదేశించారు. శుక్రవారం అయిన షాద్నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తో కలిసి ఆయన మండల కేంద్రంలోని నామినేషన్ల స్వీకరణ కేంద్రాని, పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల గురించి తీసుకోవాల్సి న బందోబస్తు సంబంధించి పోలీసులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్లు రవీంద్ర నాయక్, బాలస్వామి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లను బైండోవర్ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. ఓటర్ల ను ప్రలోభపెట్టేందుకు మద్యం, డబ్బు రవాణా జరిగే ఆస్కారం ఉన్నందున తనిఖీల ు ముమ్మరం చేయాలన్నారు. ముఖ్యంగా ఎస్.ఎస్.టి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సమస్యాత్మక పోలింగ్ లొకేషన్ల ను ముందుగానే గుర్తించి, అక్కడ అదనపు బలగాల ు మోహరించి, నిరంతర నిఘా ఉంచాలని సూచించారు.

జిల్లాలో శాంతికి విఘాతం కలిగించే పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, ఎలక్షన్ సస్పెక్ట్స్ అనుమానితుల ను గుర్తించి వారిని ముందుగానే బైండోవర్ చేయాలని ఆదేశించారు. గన్ లైసెన్స్ కలిగిన వ్యక్తుల నుండి వెంటనే ఆయుధాల ు డిపాజిట్ చేసుకోవాలని స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు తమ స్టేషన్ పరిధిలోని ప్రతి పోలింగ్ లొకేషన్ ను స్వయంగా సందర్శించి భద్రతా పరమైన లోపాలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, విధుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. పోలింగ్ సిబ్బందితో, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులతో పోలీస్ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ప్రజలను ఎటువంటి భయం లేకుండా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు ను వినియోగించుకునేలా భరోసా కల్పించడమే పోలీస్ శాఖ లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, డిటిసి డిఎస్పి శ్రీనివాస్, వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ డిఎస్పి ఎన్.యాదయ్య, పరిగి డిఎస్పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

